VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 303, పేజీలు - 08

బుధవారం, ఫిబ్రవరి 14, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA



## మేడిగడ్డ పరిశీలించిన
# రేవంత్ బృందం



- కుంగిన పిల్లర్లు పరిశీలించిన ప్రజా ప్రతినిధులు
- కాళేశ్వరం ఖర్చు లక్ష కోట్లు
- లక్ష ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు
- రెండు సార్లు అధికారమిస్తే, ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారన్న రేవంత్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రతిష్టాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చుపెట్టినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు అందించలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలో దెబ్బతిన్న పిల్లర్లను, ప్రాజెక్టును మంగళవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీల బృందం పరిశీలించింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

### కోటి ఎకరాలకు నీరు నిజం కాదు

సమీక్ష, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తరువాత సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్లు రూపాయలు ఖర్చుపెట్టినా కనీసం లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని ఆరోపించారు. కానీ మాజీ సీఎం కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినా కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. సమస్య తెలిసినా, చక్కదిద్దే 6లో



## నెలకు 300 యూనిట్ల
# ఉచిత విద్యుత్

### - 'సూర్య ఘర్' పథకం ప్రారంభించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తరించి సామాన్యులకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగా సామాన్య పౌరులపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేలా ఉచిత విద్యుత్ పథకం అమలు దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకానికి మంగళవారం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రధాని మోదీ స్వయంగా ట్విట్టర్ ద్వారా కీలక ప్రకటన చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 'మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ పథకంతో ప్రతి నెలా 300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు 6లో

# పొత్తులు.. ఎత్తులు

### - ఏపీలో రాజకీయం.. రసకందాయం



**అమరావతి (ప్రశ్న న్యూస్) :** పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు జట్టుగా ఉన్నారు. త్వరలో తమకూటమిలోకి బిజెపి వస్తుందని నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే చంద్రబాబు పలుమార్లు ఢిల్లీ వెళ్లి వచ్చారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసి సీట్ల కేటాయింపుకు సంబంధించి చర్చించారు. సరే అది ఎంతవరకు వచ్చిందనేది ఇంతవరకు బయట ప్రపంచానికి తెలియదు. ఇది ఇలా ఉంటే మరోవైపు జగన్ మోహన్ రెడ్డి నేనొక్కడినే అంటున్నారు. దేనికైనా సిద్ధమని సవాల్ విసురుతున్నారు. ప్రజలను మాత్రమే తాను నమ్ముకున్నానని తన బలమని విశ్వసిస్తున్నారు. 2019 ఎన్నికల్లో హోదా సాధిస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి దాని గురించి మాట్లాడటం లేదు. ఆగమేఘాల మీద ఇప్పుడు డీఎస్సీ ప్రకటించారు. దీనిపై నిరుద్యోగుల నుంచి ఆయన ప్రభుత్వం పై విమర్శలు వస్తున్నాయి. వీరిద్దరు ఇలా ఉంటే నేనున్నాను అంటూ షర్మిల తెలంగాణ నుంచి ఏపీ రాజకీయాల్లోకి ప్రవేశించారు. తన అన్నపై విమర్శలు చేస్తున్నారు. పాలన బాగోలేదని పెదవి విరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కావడంతో గతంలో పనిచేసిన వృద్ధ నాయకులు మొత్తం హస్తం గూటికి చేరుతున్నారు.ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల 6లో

## జగనన్నకు
# షర్మిల సవాల్

- వైసీపీ ప్రకటించింది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ
- దమ్ముంటే ఈ తొమ్మిది ప్రశ్నలకు జవాబివ్వండి
- సీఎం జగన్, వైసీపీ మంత్రులకు షర్మిల ఛాలెంజ్ 6లో



## అసెంబ్లీలోనే
# జనరేటర్ పెడుతున్నరు

### చేతగానోళ్ల పని ఇలాగే ఉంటదన్న కేసీఆర్

- నీళ్లు లేకపోతే మనది జీవన్మరణ సమస్య అన్న కేసీఆర్
- ఇది చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం అని వ్యాఖ్య
- చివరి శ్వాస వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనన్న బీఆర్ఎస్ అధినేత
- రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తరా? కండ కావురమా?
- చేతనైతే ఇంకా మంచిగ చేయాలె.. చెప్పినవన్నీ ఇవ్వాలి
- నల్లగొండ సభలో నిప్పులు చెరిగిన కేసీఆర్



**నల్గొండ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు కయ్యానికి కాలు దువ్వాయి. ఢీ అంటే ఢీ అంటోన్నాయి. నదీ జలాల అంశాలపై పరస్పరం సమరానికి సంసిద్ధం అయ్యాయి. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి, గేరు మార్చింది. అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధానికి దిగింది. కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తోన్న విధానాలకు నిరసనగా నల్గొండ గడ్డ మీద సమర శంఖారావాన్ని పూరించింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇలా పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇందులో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన తరువాత బీఆర్ఎస్ నిర్వహించిన మొట్టమొదటి భారీ బహిరంగ సభ ఇదే 6లో

# ఇకపై ఏటా ఆడుదాం ఆంధ్రా

### - వైజాగ్ ముగింపు వేడుకల్లో జగన్ ప్రకటన



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ఏపీలో దాదాపు 50 రోజుల పాటు జరిగిన "ఆడుదాం ఆంధ్రా" టోర్నీ మంగళవారం ముగిసింది. విశాఖలోని వైఎస్సార్ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ఏలూరు-వైజాగ్ జట్ల ఫైనల్ మ్యాచ్ ను జగన్ వీక్షించారు. అనంతరం విజేతలకు జగన్ స్వయంగా బహుమతుల ప్రదానం చేశారు. 6లో

## ఢిల్లీలో
# యుద్ధ వాతావరణం

- బ్యారికేడ్లు బద్దలుకొట్టుకుని ఢిల్లీవైపు రైతులు
- టియర్ గ్యాస్ ప్రయోగం చేసిన పోలీసులు
- కేంద్రానికి రాకేష్ టికాయత్ హెచ్చరికలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పంజాబ్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల నుంచి వేలాదిగా అన్నదాతలు దేశ రాజధాని ఢిల్లీ బాట పట్టారు. ఈ క్రమంలోనే అన్నదాతలు చేపట్టిన ఢిల్లీ ఛలో యాత్రతో ఢిల్లీ నగర సరిహద్దుల్లో తీవ్ర యుద్ధ వాతావరణం నెలకొంది. అయితే ఢిల్లీని ముట్టడించేందుకు బయల్దేరిన రైతు సంఘాలను, రైతులను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సింఘూ సరిహద్దుల్లోకి భారీగా రైతులు చేరుకున్నారు. ఈ క్రమంలోనే అక్కడ ఉద్రిక్తతలు చోటు చేసుకోవటంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లు ప్రయోగించారు. దీంతో పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే అన్నదాతలు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ క్రమంలోనే భారత్ కిసాన్ యూనియన్ - బీకేయూ నేత రాకేశ్ టికాయత్ స్పందించారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి 6లో

## ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం 8లో

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు

### - మేడిగడ్డను ఎన్నిసార్లు చూస్తారని బండి సంజయ్ ప్రశ్న



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రులు హెలికాప్టర్ లో కాళేశ్వరం వెళ్లొచ్చారు. ఇంజనీరింగ్ నిపుణుల బృందం వెళ్లి విచారణ జరిపి నివేదిక కూడా ఇచ్చింది. కేంద్ర బృందం కూడా ప్రాజెక్టును సందర్శించి నివేదిక ఇచ్చింది. మళ్లీ సీఎం సహా మంత్రులంతా వెళ్లాల్సిన అవసరం ఏముంది? అని బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, క్రిష్ణా నీటిపై నల్గొండలో సభ పేరుతో బీఆర్ఎస్ నాటకాలాడుతున్నయని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర చేస్తున్న ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. విలువైన అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశాయ్" అంటూ బీజేపీ 6లో

## ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను
# కొనసాగించాలి

### - వైవీ సుబ్బారెడ్డి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం ఎన్నికలకు ముందు కొత్త మలుపులు తిరిగే అవకాశం కనిపిస్తోంది. విభజన సమయంలో పదేళ్ల పాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా నిర్ణయించారు ఈ గడువు ఈ ఏడాది జూన్ తో ముగిసిపోతుంది. అయితే ఆ తర్వాత కూడా ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను కొనసాగించాలని డిమాండ్ చేయడానికి వైఎస్ఆర్‌సీపీ రెడీ అయింది. ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న వైవీ సుబ్బారెడ్డి ఈ డిమాండ్ వినిపించారు.

### ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగాలన్న వైవీట్క సుబ్బారెడ్డి

వైజాగ్‌లో పరిపాలన రాజధాని ఏర్పాటు అయ్యే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచే అంశంపై కేంద్రంతో చర్చిస్తామన్నాని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఇంకా రాజధాని నిర్మాణం పూర్తికాలేదన్నారు. పైగా ప్రస్తుతం ఏపీలో రాజధాని నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదని వాస్తవ పరిస్థితుల్ని రాజ్యసభలో ప్రస్తావిస్తామన్నారు. ఉమ్మడి రాజధాని కోసం కేంద్రంపై ఒత్తిడి 6లో

# ప్రపంచ భాషల్ని తనలో కలుపుకోగలిగే శక్తి తెలుగు భాషకే ఉంది

**- మహాసహస్రావధాని డా.మేడసాని మోహన్ వ్యాఖ్య**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోని అనేకభాషలను తనలో కలుపుకోగలిగే సహజత్వాన్ని కోల్పోని మహత్తరశక్తి తెలుగు భాషకు స్వంతమని మహాసహస్రావధాని డా.మేడసాని మోహన్ పేర్కొన్నారు. హెచ్ సియు తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మానవీయ శాస్త్రాల ఆడిటోరియంలో వెయ్యేళ్ళ తెలుగు పద్య సాహిత్య వైభవం అనే అంశంపై ప్రత్యేక ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో డా.మేడసాని మోహన్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశానికి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెలుగు వారసత్వం, సంస్కృతి, సాంప్రదాయిక జ్ఞానాన్ని పొందడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆచార్య దార్ల వివరించారు. తెలుగు ద్రావిడ భాషా జన్యమే అయినప్పటికీ అధికంగా సంస్కృత ప్రభావం ఉందని,దాని వల్ల వేద సంస్కృతి తెలుగు భాషలో కనిపిస్తుందని డా.మేడసాని మోహన్ వ్యాఖ్యానించారు.తెలుగులో ఛందోబద్ధమైన పద్యం ఒక ప్రత్యేకత కాగా,అవధానం మరింత ప్రత్యేకంగా వెలుగొందుతుందని ఆయన వివరించారు. నన్నయ, తిక్కన,ఎర్రని,శ్రీనాథ, పోతన,శ్రీకృష్ణ దేవరాయల, పెద్దనాదికవుల పద్య విశష్టతలను సోదాహరణంగా ఆయన వివరించారు.మానవుల మనస్తత్వాన్ని ఆంధ్ర మహాభారతంలో ఉన్నాయనీ దాన్ని నన్నయ ఎంతో పరిశీలనతో వివిధ పాత్రల రూపంలో సృజనీకరించారని వివరించారు. ఇతరభాషలతో పోలిస్తే తెలుగుకి గొప్ప రామణాయికత,ఇతర భాషల్లో లేని అనేక ప్రక్రియలు ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవీయ శాస్త్రాల విభాగం డీన్ ఆచార్య వి.కృష్ణ పేర్కొన్నారు. పద్యాల్లోని భావుకత, సౌందర్యంతో పాటు ఆ పద్యం అందించే మూలధర్మాన్ని కూడా అవగాహన చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.మన విశ్వవిద్యాలయం ఐఓఈ ప్రాజెక్టు ద్వారా ఇటువంటి సదస్సులు,ప్రత్యేక ఉపన్యాసాలకు ఆర్థిక సహాయం చేస్తారని, దాని ద్వారా విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన విషయాలను,విజ్ఞానాన్ని పొందవచ్చునని గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎం.మురళీమనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పిల్లలమర్రి రాములు,ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య వారిజారాణి, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి,డా.డి. విజయకుమార్, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- ఏ.ఐ.సీ.టి.యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి కర్ర దానయ్య పిలుపు**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త భారత్ బంద్ లో యావత్ కార్మిక వర్గం ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రాలను విడుదల చేసిన ఏ.ఐ.సీ.టి.యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి కర్ర దానయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను మరిచి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ సంఘటిత, అసంఘటిత కార్మికులను రోడ్ల పాలు చేస్తున్నారన్నారు.స్వాతంత్ర్య పోరాట కాలంలోనే కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు బిజెపి ప్రభుత్వం పాతరేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని, ఈ లేబర్ కోడ్ల ద్వారా పనిగంటలు పెంచడం, సమ్మె చేసే హక్కు తొలగించడం, ఒకరోజు సమ్మె చేస్తే ఎనిమిది రోజుల వేతనం కట్ చేయడం, ఇష్టారాజ్యాంగ కార్మికులను తొలగించడం వంటి నిర్ణయాలను లేబర్ కోడ్ ద్వార మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నుడుతున్నారని, ఎక్కడ కూడా కార్మిక చట్టాలు అమలు కావడం లేదు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఈఎస్ఐపిఎఫ్ తదితర చట్టాలు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుంది అని అన్నారు.మహిళా కార్మికులకు రక్షణ లేకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మనువాద, మత ద్వేషాలను రేకెత్తించి మళ్లీ అధికారంలోకి వచ్చి దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అత్యంత వేగంగా మోడీ ప్రభుత్వం చేస్తున్నదని, రైతాంగ ఉనికికే నష్టం చేసే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను సుదీర్ఘ పోరాట వల్ల రద్దయినా దొడ్డిదోవన అమలు చేస్తున్నారు. రైతులకు కనీస మద్దతు ధర లభించడం దేశ ప్రజలపై అధిక ధరల భారాన్ని మోపి ప్రజల బ్రతుకులు భారంగా మారుతున్నాయి అన్నారు. ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెను, గ్రామీణ బందును దేశాన్ని రక్షించుకుందాం మోడీని గద్ద దింపుదామంటూ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ, రైతాంగ సంఘాలు ఫిబ్రవరి 16వ తేదీన హైదరాబాదులోని ఆర్టీసీ ఎక్స్ రోడ్ నందు, గ్రేటర్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో కార్మికులు, ప్రజలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్, యార్లగడ్డ రాంబాబు,తుకారాం నాయక్, బూసాని రవి,శివాని,నర్సింలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ విజయవెంకట్ గౌడ్ దంపతుల కుమారుడు సంతోష్ కుమార్ గౌడ్ కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 7 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సంతోష్ కుమార్ గౌడ్ చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రేణుకా, సునంద, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, కిరణ్ గౌడ్ ,అరుణ్ గౌడ్ , సత్యనారాయణగౌడ్, ఆంజనేయులు, యాదగౌడ్ ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి సంస్థ బ్యాంక్ లింకేజి లో రాష్ట్రం లో మెదక్ ప్రథమ స్థానం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )**స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం జిల్లా బ్యాంకర్ల సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ 2023 వ త్రైమాసికాని కి సంబందించి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 100 శాతం లక్ష్యం సాధించి, రాష్ట్ర%శీ%లో ప్రథమ స్థానం రావడం జిల్లాకు గర్వకారణం అన్నారు.పట్టణ అభివృద్ధి సంస్థ కూడా 100 శాతం లక్ష్యం సాధించిందన్నరు .మొత్తం ఋణ ప్రణాళికలో వ్యవసాయ,వ్యాపార ,ముద్ర, వీదివిక్రేతలకు,మహిళ, యువత ,కు ఉపాధి కోసం ఋణలు పంపిణీ చేశామన్నారు.మొత్తం ఋణ ప్రణాళికలో 3796.28 కోట్ల లక్ష్యానికి గాను 2874.32 కోట్ల లక్ష్యం సాధించి రాష్ట్ర%శీ% లో ప్రథమ స్థానం రావడం గొప్ప విషయమన్నారు.అనంతరం 2024-2025 వ సం:నికి నాబార్డ్ బ్యాంక్ సౌజన్యం తో రూపొందించిన "పోటేన్సియాల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ "" బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, మెప్మా పిడి ఇందిరా, జిల్లా ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా లీడ్ మేనేజర్ పి .యన్ .మూర్తి, జిల్లా లీడ్ అధికారి రెహ్మాన్ ,నాబార్డ్ డి డి ఎం సేసిల్ తిమోతి , ఎస్బిఐ రిజనల్ మేనేజర్ అరుణ జ్యోతి, ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, తదితర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని

**మెదక్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి కి వినతి పత్రం అందజేత**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** అంగన్వాడి ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మెదక్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీనియర్ అసిస్టెంట్ చిరంజీవికి వినితి పత్రం అందజేసిన అంగన్వాడీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యం లో ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు డిసెంబర్ ,జనవరి నెలల వేతనాలు చెల్లించక పోతే ఏమి తిని పనిచేస్తారని ఆమెప్రభుత్వాన్నిప్రశ్నించారు. గ్రామాలలో తల్లులకు, గర్భవతులకు ,పిల్లలకు పోషకాహారం అందించే వారికే వేతనాలు ప్రతి నెల చెల్లించక పోతే ఎలా బతుకుతరన్నారు.అంగన్వాడీ జీతమే జీవనాధారం ,వేరే ఆర్థిక అవకాశాలు ఏమి లేవని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని అన్నారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించే వారికే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వేతనాలు చెల్లించి మెదక్ జిల్లాకు చెల్లించక పోవడం సరైంది కాదని ఆమె అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి డిసెంబర్,జనవరి నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీసిబ్బందియాదమ్మ, ప్రమీల, భవాని, సుగుణ, మంగ, వీరమ్మ, ముద్రద్ ఉన్నిస,భాగ్య లక్ష్మి,కమల, స్వరూప ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ స్థాపన కొరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) పెద్దమ్మ తల్లి విగ్రహ స్థాపన కొరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని ర్యాలీ నిర్వహించిన దమ్మన్నపేట గ్రామస్తులు విగ్రహాల ప్రతిష్ట కొరకు పనులు ప్రారంభించిన గ్రామ ముదిరాజులు, నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో ముదిరాజ్ కుల దైవం అయినా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం జరిగింది కాని ఇంకా విగ్రహాలు తేవడానికి కొరకు దమ్మన్నపేట గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తోచినంతగా చందాలు ఇవ్వాలని ప్రతి ఇంటికి వెళ్లి వారితో గుడి నిర్మాణంలో భాగస్వామ్యం లో పాలుపంచుకోవాలని కోరుతూ చందాల స్వీకరణ కార్యక్రమం లో ర్యాలీ నిర్వహించారు.ముదిరాజ్ భక్తుడు మాట్లాడుతూ మందిరం నిర్మాణం జరిగింది ఇంకా కొన్ని పనులు మిగిలిపోయాయి వాటి గురించి దమ్మన్నపేట గ్రామస్తులు తోచినంతగాచంద ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# స్వల్ప గాయాలతో బయటపడ్డ ఎమ్మెల్యే లాస్యనందిత

**- కంటోన్మెంట్ గృహలక్ష్మి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు లాస్య**

**- ఉదయం చిరుమందహాసంతో ఛలో నల్గొండ సభకు బయలు దేరిన ఎమ్మెల్యే**

**- దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న లాగే అందర్నీ పలకరిస్తూ తక్కువ సమయంలో మనస్సు దోచుకున్న ఎమ్మెల్యే లాస్యనందిత**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో నల్గొండ సభకు ఉదయం తొమ్మిది గంటలకు కంటోన్మెంట్ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో భారీ సంఖ్యలో బయలుదేరిన ఎమ్మెల్యే లాస్యనందిత.బోర్డు పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బయలు దేరె ముందు పెద్ద ఎత్తున జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు.అలాగే వంద కార్లల్లో స్థానిక ముఖ్య నేతలు కార్యకర్తలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.తరువాత ఉదయం పదకొండు గంటలకు తెలంగాణ భవన్ చేరుకున్న ఎమ్మెల్యే లాస్యనందిత. నల్గోండ సభకు బిఆరెఎస్ ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరిన లాస్య. బయలుదేరెముందు బిఆరెఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసిసభకు బయలు దేరారు.తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఖరికి నిరసనగా బిఆరెఎస్ పార్టీ నిన్న నల్గొండ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బయలు దేరిన పార్టీ బృందం.సభ పూర్తి అయిన తరువాత తిరిగు ప్రయాణంలోనార్కెట్ పల్లి దగ్గరకు రాగానే రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కానీ అదృష్టవశాత్తు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తప్పిన పేను ప్రమాదం.రొడ్డుప్రమాదం విషయం ప్రచార మాధ్యమాలు ద్వారా తెలుసుకున్న సాయన్న అభిమానులు ఎమ్మెల్యే లాస్యనందిత ఇంటికి చేరుకున్నారు.పెద్ద ప్రమాదం నుంచి తృటిలో ఎమ్మెల్యే, సిబ్బంది బయటపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానికులు గాలి పీల్చుకుని జై సాయన్నఅంటూ నినదించారు. ఏదేమైనా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందితకి ఇదిరెండో సారి ప్రమాదం నుంచి బయటపడిన విషయం గుర్తుచేస్తున్నారు గులాబీ నేతలు.గతంలో ఓ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వెళ్లి లిఫ్టులో ఇరుక్కుపోయి గాలి ఆడక నరకయాతన అనుభవించారు. నిన్న రోడ్డు ప్రమాదం.చిన్న వయస్సులో 34 ఎమ్మెల్యే అయిన లాస్య నందిత అనుభవం లేక, పెద్ద దిక్కు లేకనాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఏదేమైనా తండ్రి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న ఆశీస్సులు దండుగఉన్నాయి అని చెప్పకనే చెబుతున్నాయి జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే.

# గృహజ్యోతి పథకం కోసం అన్ని రకాల పత్రాలను పరిశీలిస్తున్న ధర్పల్లి సబ్స్టేషన్ అధికారులు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మశాల వద్ద ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఇచ్చిన హామీలను గృహలక్ష్మి హామీ 2 వందల యూనిట్లు వాడే గృహ విద్యుత్ కనెక్షన్ నుండి దానికి వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద దరఖాస్తులు పరిశీలన చేస్తున్న అధికారులు ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా వారు ఇచ్చిన రసీదు గృహ జ్యోతి కావాలనుకునేవారు ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఈ మూడు తప్పనిసరిగా తీసుకురావాలని ధర్పల్లి ఏఈ కోరారు.

# పిఎం విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించండి

**కర్నూలు** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సంప్రదాయ కుల వృత్తిదారులు, హస్త కళాకారులను బలోపేతం చేసేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకానికి ఉమ్మడి జిల్లాల నుండి 1,46,284 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ (2023-24) ద్వారా 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిలో 149 దరఖాస్తులను గడువు లోపే పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా 2023-24వ సంవత్సరంలో 129 (జనరల్-21, ఎస్సీ-34, ఎస్టీ-03, ఓబిసి-71) దరఖాస్తులు ఆమోదించడం జరిగిందన్నారు. అదే విధంగా ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు (ఐఎఎః) ద్వారా 58 (జనరల్-18, ఎస్సీ-27, ఎస్టీ-02, ఓబిసి-11) దరఖాస్తులు రాగా ఆమోదించడం జరిగిందన్నారు. పిఎంఈజిపి మార్గనిర్దేశాల ప్రకారం బ్యాంకులు రుణాలు మంజూరు చేయక అభ్యర్థికి ఆసక్తి లేదు, అభ్యర్థి హాజరు కాలేదు వంటి కారణాలతో దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని సదరు అంశంపై జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో చర్చిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సంపాదకీయం

# కృష్ణ జన్మభూమిపైనే అందరి దృష్టి

500 ఏళ్లుగా వివాదాలు, సవాళ్లు, న్యాయపరమైన చిక్కులు, సమస్యలు అన్నీ దాటుకుని వచ్చి అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తైంది. ఈ మధ్యే ప్రారంభోత్సవమూ జరిగింది. ఎన్నో ఏళ్లుగా తమ అజెండాలో ఉన్న ఈ హామీని నెరవేర్చుకుంది బీజేపీ. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ కల నెరవేరిందంటూ ఇప్పటికే బీజేపీ ప్రచారం చేసుకుంటోంది. లోక్‌సభ ఎన్నికల ముందు ఆ పార్టీకి మంచి జోష్ ఇచ్చే పరిణామం ఇది. దీన్ని రాజకీయాలకు ముడి పెట్టొద్దు అని ఎంతగా చెప్పినప్పటికీ అది సాధ్య పడడం లేదు. కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ సమస్యను తమ ప్రభుత్వం పరిష్కరించిందని ఇటీవలే హోం మంత్రి అమిత్ షా కూడా లోక్‌సభలో స్పష్టం చేశారు. అయోధ్య కన్నా ముందు కాశీ విశ్వనాథుని ఆలయాన్ని పునరుద్ధరించడం వల్ల మోదీపై హిందువులకు ఎనలేని గౌరవం పెరిగింది. హిందూ ధర్మాన్ని నడిపించే వ్యక్తి అంటూ ప్రశంసలు పొందుతున్నారు. అయితే...ఎన్నో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొని అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన మోదీ సర్కార్...అప్పుడే మరో లక్ష్యాన్ని పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అదే మధుర ఆలయ నిర్మాణం. శ్రీకృష్ణ జన్మభూమిలో ఔరంగజేబు మసీదు కట్టించారని హిందువులు ఎప్పటి నుంచో వాదిస్తున్నారు. రామ జన్మభూమి వివాదం కొలిక్కి రావడం వల్ల ఇప్పుడు కృష్ణ జన్మభూమిపైనే అందరి దృష్టి నెలకొంది. దీనికి తోడు ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్..శ్రీకృష్ణ జన్మభూమిలో ఆలయం కట్టాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంటే...తమ అజెండాలో అది కూడా ఉందని హింట్ ఇచ్చారు. అయితే...కృష్ణ జన్మభూమి విషయంలోనూ ఎన్నో న్యాయపరమైన సవాళ్లని దాటుకోవాల్సి ఉంటుంది. యమునా నది తీరంలోని మధురలోనే శ్రీకృష్ణుడు జన్మించాడనేది హిందువుల బలమైన విశ్వాసం. ఇక్కడ ఒకటో శతాబ్దంలో విష్ణు ఆలయం నిర్మించారని చరిత్రకారుడు ఎంట్‌విసిల్ వెల్లడించాడు. రెండో చంద్రగుప్తుడు..అంటే విక్రమాదిత్యుడి కాలంలో ఇక్కడ మరో భారీ ఆలయం నిర్మించారని చెప్పాడు. ఇక్కడ పురావస్తు తవ్వకాల్లో మరి కొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విష్ణు ఆలయాని కన్నా ముందు ఇక్కడ బౌద్ధ ఆనవాళ్లు కనిపించాయి. బౌద్ధ నిర్మాణాలను ధ్వంసం చేసి ఇక్కడ విష్ణు ఆలయం నిర్మించారని ప్రముఖ ఆర్కియాలజిస్ట్ అలెగ్జాండర్ స్పష్టం చేశాడు. బౌద్ధ నిర్మాణాలకు ఉపయోగించిన రాతితోనే ఇక్కడ ఆలయాన్ని నిర్మించారనీ చెప్పాడు. ఇక్కడ హిందువుల ఆలయాలతో పాటు బౌద్ధులు, జైనుల నిర్మాణాలూ ఉన్నట్టు చరిత్రకారులు చెబుతున్నారు. అప్పట్లో ఇక్కడ బౌద్ధమతమే విస్తృతంగా ప్రచారంలో ఉండేదన్నది కొందరి విశ్లేషణ. అయితే..11వ శతాబ్దం నుంచి భారత్‌లో ముస్లిం పాలకుల ఆక్రమణలు మొదలయ్యాయి. ఆ సమయంలోనే ఆలయాలపై దాడులు జరిగాయి. గజనీ మధురలోని ఆలయంపై దాడి చేసినట్టు చరిత్ర చెబుతోంది. 1150 సంవత్సరానికి చెందిన ఓ సంస్కృత శాసనం ఇక్కడ విష్ణు ఆలయం ఉందని చెబుతోంది. ఇప్పుడదే స్థానంలో కేశవ్ దేవ్ ఆలయముంది. ఇక్కడి విష్ణు ఆలయం మేఘాల్ని తాకుతుందా అన్న ఎత్తుగా పాలరాతితో ధగధగా మెరిసిపోయేదని ఆ శాసనంలో రాసుంది. అయితే...వరస దాడులు జరగడం వల్ల రూపు రేఖలు లేకుండా పోయాయి. ఢిల్లీ సుల్తానుల దాడులతో ధ్వంసమైంది. 1556-1605 మధ్య కాలంలో అక్బర్ పాలనలో పరిస్థితులు కాస్త మెరుగుపడ్డాయి. అక్బర్ మూడు సార్లు మధురని సందర్శించినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. 1618లో అక్బర్ కొడుకు జహంగీర్ మధురలోని కత్రాలో ఆలయాన్ని నిర్మించాడు. 1659 లో ఔరంగజేబు వచ్చిన తరవాతే అసలు పతనం మొదలైంది. 1660లో అబ్దుల్ నబీ ఖాన్‌ని మధురకి గవర్నర్‌గా నియమించాడు ఔరంగజేబు. మధురలో అంతకు ముందు ఉన్న ఆలయాన్ని పడగొట్టి జామా మసీద్‌ని నిర్మించాడు. 1669లో ఔరంగజేబు సంచలన ఆదేశాలిచ్చాడు. మొఘల్ హయాంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో హిందూ నిర్మాణాల్ని ధ్వంసం చేయాలని తేల్చి చెప్పాడు. ఆ క్రమంలోనే 1670లో మధురలోని కేశవ్‌దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేశారు. అక్కడే షాహీ ఈద్గా నిర్మించారు. అప్పటి వరకూ ఆలయంలో పని చేసిన పూజారులను ఆగ్రాకి తీసుకెళ్లి అక్కడే సజీవ సమాధి చేసినట్టు కొందరు చెబుతారు. ఈ ఈద్గా గురించే ఇప్పుడు వివాదమంతా నడుస్తోంది. కేశవ్‌దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదు కట్టారని, అదే కృష్ణ జన్మభూమి అని హిందువులు వాదిస్తున్నారు. శ్రీకృష్ణుడు జన్మించిన స్థలానికి సమీపంలోనే ఉన్న కత్రా కేశవ్ దేవ్ ఆలయాన్ని ధ్వంసం చేసి 13.37 ఎకరాల భూమిలో ఈద్గా నిర్మించారన్నది హిందువుల వాదన. 1803లో మధుర బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిధిలోకి వెళ్లిపోయింది. 1815లో ఈ భూమిని ఈస్ట్ ఇండియా కంపెనీ వేలం వేసింది. అప్పట్లో రాజా పత్నిమల్ ఓ బ్యాంకర్ ఈ భూమిని కొనుగోలు చేశాడు. ఆ తరవాత 1944లో పత్నిమల్ వారసులు ఈ భూమిని ఇండస్ట్రియలిస్ట్ జుగల్ కిశోర్ బిర్లాకి విక్రయించాయి. 1951లో బిర్లా శ్రీ జన్మ భూమి ట్రస్ట్ ని ఏర్పాటు చేశాడు. ఇక్కడ ఆలయాన్ని నిర్మించేందుకు నిధులు సేకరించాడు. 1983 నాటికి ఆలయాన్ని పూర్తి చేశాడు. ఇప్పుడు ఈద్గా షాహి మసీదు పక్కనే ఉన్న ఆలయం ఇదే. 2020లో తొలిసారి ఈ స్థల వివాదంమొదలైంది. ఆ ఏడాది సెప్టెంబర్‌లో లక్నో వాసి, అడ్వకేట్ రంజన అగ్నిహోత్రితో పాటు మరో ఆరుగురు న్యాయ పోరాటం మొదలు పెట్టారు. కేశవ్ దేవ్ ఆలయ కాంప్లెక్స్‌లో ఉన్న మసీదుని వెంటనే తొలగించాలని పిటిషన్ వేశారు. అది కృష్ణ జన్మభూమిలో భాగమే అని వాదించారు. అయితే...ఈ పిటిషన్‌ని కోర్టు కొట్టేసింది. ఆ తరవాత ఈ వివాదం జిల్లా కోర్టుకి చేరుకుంది. ఆ తరవాత ఈ న్యాయ పోరాటం కొనసాగింది. అయితే..గతేడాది డిసెంబర్ 14వ తేదీన అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఇక్కడ యాఎ సర్వే జరిపేందుకు అనుమతినిచ్చింది. ఇక్కడ మసీదు ఆనవాళ్లను తొలగించి ఆ భూమిని పూర్తిగా ట్రస్ట్కి అప్పగించాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే...సమాచార హక్కు చట్టంలో భాగంగా అడిగిన ఓ ప్రశ్నకు ఆర్కియాలజీ ఆసక్తికర సమాధానమిచ్చింది. ఔరంగజేబు ఇక్కడి ఆలయాన్ని ధ్వంసం చేశాడని తేల్చి చెప్పింది. ఇక్కడ హిందూ ఆలయానికి సంబంధించిన ఆనవాళ్లున్నాయని స్పష్టం చేసింది. 1920 నాటి గెజిట్‌లో ఇదే విషయం ఉన్నట్టు పేర్కొంది. జ్ఞానవాపి మసీదు కేసులో హిందువుల తరపు పోరాడిన అడ్వకేట్ విష్ణుశంకర్ జైన్..ఈ కేసు బాధ్యతలూ తీసున్నారు. జ్ఞానవాపి మసీదులో ఎలా అయితే యాఎ సర్వే జరిగిందో అదే తరహాలో ఈద్గా షాహిలోనూ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సర్వే నివేదిక ఇచ్చిన తరవాతే ఏం చేయాలనుకున్నా. అయితే...అయోధ్య రామజన్మ భూమి వివాదాన్ని ఎలా అయితే సామరస్యంగా పరిష్కరించుకున్నారో...ఈ కేసునీ అంతే సానుకూలంగా పరిష్కరించు కుంటుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది. దీనిపై యూపీ సర్కార్ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. అన్ని సవాళ్లు దాటుకుని రామ జన్మభూమి తరహాలో కృష్ణ జన్మభూమిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది.

# వసంత రుతువుకి స్వాగతం పలికే శ్రీపంచమి

## "సకల విద్యా స్వరూపిణి అయిన పరాశక్తి సరస్వతీదేవి జన్మదినం సందర్భంగా ప్రత్యేకం"



మాఘశుద్ధ పంచమిని 'శ్రీపంచమి' లేదా 'వసంత పంచమి' అని కూడా అంటారు. వసంత రుతువు రాకకు సూచికగా దేశ మంతటా వసంత పంచమి ఉత్సాహంగా జరుపుకుంటారు. దీనిని సరస్వతీ జయంతి,మదన పంచమి అని కూడా అంటారు. ఇది రుతు సంబంధమైన పర్వందినం. వసంత రుతువుకి స్వాగతం పలికే పండుగగా శాస్త్రాలలో పేర్కొనబడింది. ఈ రోజు మహా సుప్రసిద్ధమైన పర్వదినం. దేవీభాగతం, బ్రహ్మాండ పురాణం వంటి పురాణాలు ఈ శ్రీ పంచమిని విశిష్టతను విశేషంగా తెలియచేస్తున్నాయి. సకల విద్యా స్వరూపిణి అయిన పరాశక్తి 'సరస్వతీ దేవి'గా జన్మించిన రోజు. శ్రీపంచమి విద్యారంభ దినమని, వాగ్దేవిని ఆరాధించి, అక్షరాభ్యాసం చేయాలని బ్రహ్మవైవర్త పురాణాలు తెలియచేస్తున్నాయి. విద్యాదానం జ్ఞానదానమేనని అన్ని దానాలకన్న విద్యాదానానికే ప్రాముఖ్యత ఉందని అంటారు. సరస్వతీ దేవి శాంత మూర్తియై ఒకచేత వీణ, మరోచేత పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి వుంటుంది. ఈ మూర్తి విద్య, జ్ఞాన, బుద్దులకు ప్రతీక. ఈ జ్ఞాన ప్రదాయిని కరుణ తోనే విద్యాప్రాప్తి, జ్ఞానప్రాప్తి కలుగుతుందని పురాణ వచనం. విద్యచేత వినయం, వినయం చేత జ్ఞానము, జ్ఞానము చేత ధనం, ధనం చేత అధికారము సంప్రాప్తిస్తాయి. ఎవరిచే దొంగిలించబడనిది, నలుగురికి పంచగల శక్తి విద్యకు మాత్రమే ఉంది. సమాజంలో విద్య కలిగినవాడు సంఘంలో ధనవంతుని కన్నా, గొప్పవాడని, ఎక్కడివెళ్లినను బతక గలడని నిత్యము మనకు తారసపడే విషయమే. సరస్వతీ ఆరాధన వల్ల వాక్శుద్ధి వస్తుంది. మనిషికి మాటేప్రాణం కనుక ఈ దేవిని ఆరాధించి మనిషి సద్బుద్ధిని పొందుతాడు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అనీ పిలుస్తారు. సరస్వతీ దేవిని పూర్వం అశ్వలాయనుడు ఆరాధించి ఆ తల్లి కటాక్షం పొందాడని అంటారు. సరస్వతీ దేవి ఆరాధించే విధానం 'సరస్వతీ రహస్యోపనిషత్' అనే గ్రంథం తెలియపరుస్తోంది. అందమైన తెల్లని పద్మం సరస్వతికి సింహాసనం. మధురమైన పలుకులు పలికే చిలుక ఆమెకు చెలికత్తె. వాక్కులకు సంకేతములైన వేదములు వాగ్దేవినే ఆశ్రయించి ఉంటాయి. అమ్మ మాటలకు తోడుగా మోగేది వీణ. బ్రహ్మదేవుని ముఖాలు నాలుగు వేదాలకు ప్రతీకలు. కాబట్టి బ్రహ్మ ముఖంలో సరస్వతి ఉంటుందని శాస్త్రోక్తి. శ్రీపంచమినే రతికామ దమనోత్సవంగా వ్యవహరిస్తారు. మాఘ శుక్ల పంచమినాడు రతీదేవి కామదేవ పూజ చేసినట్లు ఇతిహాసాలు చెబుతున్నాయి. రుతురాజు అయిన వసంతానికి కామదేవునికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. వసంతుడు సస్యదేవత, కాముడు ప్రేమదేవత, రతీదేవి అనురాగ దేవత. ఈ ముగ్గురినీ వసంత పంచమి నాడు పూజించడంవల్ల వ్యక్తుల్లో పరస్పర ప్రేమానురాగాలు పరడవిల్లుతాయనే లోకోక్తి కూడా ఉంది."వాగేశ్వరీ, వాగ్వాదినీ, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, నీలసరస్వతి, ధారణ సరస్వతి, పరాసరస్వతి, బాలాసరస్వతి" ఇలా అనేక నామాలు గల ఈ వాగ్దేవి 'సామాంపాతు సరస్వతి' అనే మకుటంతో ఉన్న శ్లోకాలతో పఠించడం వల్ల శారదాదేవి సంతోషించి అపార జ్ఞాన రాశిని ప్రసాదిస్తుందని మహనీయులు తెలుపుచున్నారు. గోదావరి తీరాన ఉన్న బాసర క్షేత్రంలో వెలసిన జ్ఞాన సరస్వతీని ఆరాధిస్తు ఇక్కడే వేద వ్యాసుడు తపస్సు ఆచరించి అమ్మవారి సాక్షాత్కారం పొంది అమ్మ అనుగ్రహంతోనే వేద విభజన, మహాభారతాది పురాణాలను రచించాడని అంటారు. ఈ అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలకు అమ్మకరుణ తో జ్ఞాన రాశులు అవుతారని పెద్దల నమ్మకం. ఈ రోజున సరస్వతీ దేవిని తెల్లని పూలతో పూజించాలి. అమ్మవారిని శ్వేత వర్ణ వస్త్రాలతో కాని, పసుపు పచ్చ వస్త్రాలతో అలంకరించి, అమ్మ వారికి తెల్లని రంగులో ఉన్న క్షీరాన్నాన్ని , నేతి పిండివంటలను, చెరుకును, అరటి పండ్లను, నారికేళాన్ని నివేదన చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అంటారు. కుల మత భేదాలు లేకుండా ప్రపంచంమంతా సరస్వతీ దేవిని పూజిస్తున్నప్పటికీ మాఘ మాసంలో వచ్చే ఈ పంచమి తిథి ప్రత్యేకత సంతరించుకొంది. ఈ రోజున బాసర క్షేత్రాల వంటి సరస్వతీ ఆలయాల్లో విశేష పూజలు అర్చనలు జరుపుతారు. పుష్య, మాఘ ద్వయంతో ఆదివారం నాడు శ్రీపంచమి వస్తే, ఆ రోజున సూర్యారాధన వల్ల కోటి గ్రహణ స్నానపుణ్య ఫలం లభిస్తుందని మన ఇతిహాసాల వల్ల తెలుస్తుంది




రవికుమార్ సంతోజు
బడంగ్ పేట్

# పిల్లలు వద్దనుకుని పిల్స్ వాడితే సైడ్ ఎఫెక్టులు వస్తున్నాయా?



ఈమధ్య బర్త్ కంట్రోల్ పిల్స్ కామన్ అయ్యాయి. పిల్లలకి సెక్యూర్డ్ లైఫ్ ఇవ్వాలని కొందరు, కెరీర్ డిస్టర్బ్ అవుతుందేమోనని భయంతో ఇంకొందరు పిల్లలకి గ్యాప్ ఇస్తున్నారు. అందుకోసం బర్త్ కంట్రోల్ పిల్స్ వేసుకుంటున్నారు . అయితే వీటివల్ల చాలా సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు ఆడవాళ్లు. మరి ఆ సమస్యలేంటి? వాటినుంచి ఎలా బయటపడాలిబర్త్ కంట్రోల్ పిల్స్ రెగ్యులర్గా వేసుకోవడం వల్ల శరీరంలో విటమిన్%--%బి, సి, ఈ, జింక్, సెలీనియం, మెగ్నీషియం తగ్గుతుంది. వాటిని సరిచేయాలంటే రెయిన్బో డైట్ ఫాలో అవ్వాలి. నాన్వెజ్, పాలు, వెజిటెబుల్స్, బ్రెడ్, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, పండ్లు , స్వీట్స్ వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. డాక్టర్ సలహా మేరకు మల్టీవిటమిన్ మెడిసిన్స్ కూడా వేసుకోవచ్చు.పిల్స్ వల్ల చాలామందిలో కోపం, చిరాకు, బాధ లాంటి ఎమోషన్స్ ఎక్కువగా కనిపిస్తాయి. ఆ ఒత్తిళ్ల నుంచి బయటపడాలంటే ప్రతిరోజూ మెడిటేషన్ చేయాలి. ఉదయం ఓ అరగంటైనా ఎక్సర్సైజ్ చేయాలి. ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవాలి. ఈమధ్య చాలామంది డాక్టర్ని కన్సల్ట్ అవ్వకుండానే పిల్స్ వాడుతున్నారు. అవగాహన లేకపోవడం వల్ల మోతాదుకి మించి పిల్స్ వేసుకుంటున్నారు. కానీ, వాటివల్ల బరువు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ఓవర్ డోస్ అవడం వల్ల వివిధ రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అందువల్ల మెడిసిన్స్ వేసుకునే ముందు ఒక్కసారి డాక్టర్ని కలవాలి. అలాగే గట్ హెల్త్ని కాపాడుకోవడానికి ప్రో బయోటిక్స్ ఎక్కువగా ఉండే పెరుగు, మజ్జిగ, ఎక్కువగా తీసుకుంటుండాలి. పేగు సంబధిత హెల్త్కి హాని చేసే షుగర్, రిఫైన్డ్ ఆయిల్స్, రిఫైన్డ్ కార్బో హైడ్రేట్స్కి దూరంగా ఉండాలి.బర్త్ కంట్రోల్ పిల్స్ కాలేయం పనితీరుపై కూడా ప్రభావం చూపుతాయి. శరీరంలోని చాలా హార్మోన్ల జీవక్రియ కాలేయంలోనే జరుగుతుంది. అంతేకాదు శరీరాన్ని డిటాక్స్ చేసి వేస్టుని కూడా తొలగించేది కాలేయమే.అయితే ఈ పిల్స్ ఆ పనులకు ఆటంకం కలిగిస్తాయి. అందుకే పిల్స్ రెగ్యులర్గా వాడేవాళ్లు కాలేయాన్ని డిటాక్స్ చేసే తులసీ టీ ఎక్కువగా తీసుకోవాలి.

# శతక నీతి సుమతి: క్షణంలో పిడికెడు బూడిదగానే మిగిలిపోవచ్చు !!



శంకర భగవత్పాదులు అంటారు.."మా కురు ధనజన యౌవన గర్వం హరతి నిమేషాత్ కాలస్సర్వం, మాయామయమితి సర్వం హిత్వా బ్రహ్మ పదం త్వాం ప్రవిశ విదిత్వా". మా కురుధన... డబ్బు ఉంటుంది, లక్షాధికారులు భిక్షాధికారులయిన రోజులున్నాయి. ఎంతో ఐశ్వర్యవంతులు కటిక దరిద్రాన్ని అనుభవించిన వారున్నారు. జనం నా వెనుక ఇంతమంది ఉన్నారు అన్నవాడి వెనుక ఉండేవారులేక.. జారిపోయిన వారు ఎక్కువమంది ఉన్నారు. యవ్వన సర్వం... ఇంత బలవంతుణ్ణి యవ్వనంలో ఉన్నానంటాడు. గ్రిరున పాతికేళ్ళు తిరిగేసరికి పటుత్వం సడలి, సంధిబంధములు జారిపోయి వృద్ధాప్యం ఆవహిస్తుంటుంది. హరతి నిమేషాత్ కాలస్సర్వం కాలం చాలా తినేస్తుంది. నాకు తిరుగులేదు అన్న ఆరడుగుల నిండు మనిషి చివరకు రుద్రభూమిలో పిడికెడు బూడిద కింద మారిపోతాడు. ఎందుకీ అతిశయం? వినయంగా ఉండడం నేర్చుకో.. నీలో ఎన్ని మంచి గుణాలున్నా, నిస్సహాయ స్థితిలో ఉండి నీ వల్ల బాధలకు గురయినవారందరూ ఒకనాడు నీ పని పడతారు. అపకీర్తి మూటగట్టుకుని వెళ్లిపోతావు.భారతంలో దుర్యోధనుడి సంగతే చూడండి... 'ఆ పాండవులెంత, ఆ భీముడెంత, ఆ అర్జునుడెంత... చిటికెలో చంపేస్తా... నాదగ్గర భీష్ముడున్నాడు, కర్ణుడు, ద్రోణుడున్నాడు, నాకింతమంది సోదరులున్నారు. నాకిన్ని అక్షౌహిణుల సైన్యం ఉంది...' అంటూ విర్రవీగేవాడు. ఆయనకు మంచి మాటలు చెప్పనివారెవరు, అందరూ చెప్పారు. కానీ వినలేదు. వినకపోగా చెప్పేవాళ్ళను అవమానించేలా ప్రవర్తించేవాడు. చివరికి రాయబారం చేయడానికి వచ్చిన కృష్ణుడిని కూడా బంధించబోయాడు. ఒకరోజు మైత్రేయ మహర్షి వచ్చాడు.'తప్పు దుర్యోధనా! పాండవులు ధర్మమార్గంలో ఉన్నవాళ్ళు. వాళ్ళతో నీకు గొడవలెందుకు, వాళ్లకివ్వాల్సిన రాజ్యభాగం ఇచ్చేయి." అని నచ్చచెప్పబోయాడు. ప్రతిరోజూ ఎవడో ఒకడు రావడం ధర్మపన్నాలు వల్లించడం అలవాటయిపోయిందంటూ మహర్షి మాట్లాడుతున్నప్పుడు వెటకారంగా తొడల మీద తాళం వేస్తున్నట్లు చెయ్యి తిప్పుతున్నాడు. ఆయనకు ఎక్కడలేని కోపం వచ్చింది. "నేను వ్యయప్రయాసలకోర్చి నీ మంచి కోరి నీకు నాలుగు మంచిమాటలు చెప్పిపోదామని వస్తే శ్రద్ధతో వినకపోగా ఎగతాళి చేస్తూ, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నావు. ఏ తొడలను తక్కువగా భావించి వాటిమీద వెకిలిచేష్టలు చేసావో ఆ తొడలే భీమసేనుడి చేతిలో చితికిపోయి యుద్ధభూమిలో పడిపోయెదవుగాక!" అని శపించాడు.హడిలిపోయి ధృతరాష్ట్రుడు వెళ్ళి మైత్రేయ మహర్షి కాళ్ళమీద పడ్డాడు, శాపాన్ని ఉపసంహరించుకోమని కోరుతూ. "పాండవులతో నీ కొడుకు సంధి చేసుకుంటే ఆ శాపం అన్వయం కాదు, చేసుకోకపోతే ... చెప్పిన మాట వినలేదు కాబట్టి జరగాల్సింది జరుగుతుంది" అన్నాడు మహర్షి. ఏమయింది... అదే జరిగింది. బలవంతుడ నాకేమని విర్రవీగినందుకు ఫలితం అది...తన బలం, బలగం అనుకొన్నవారిలో ఒక్కొక్కరు వెళ్ళిపోయారు.

భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు, శల్యుడు, సోదరులు అందరూ వెళ్ళిపోయారు.. ఓ నలుగురు తప్ప. యుద్ధభూమిలో భీముడి గదాఘాతానికి తొడలు విరిగిపోయి, నెత్తురు ఓడుస్తుండగా అప్పుడు ఏడ్చాడు. రుషులు చెబితే వినలేదు, విదురుడు చెప్పినా వినలేదు... చివరకు అందర్నీ చంపేసుకొన్నా...అంటూ తన దుస్థితిని తలుచుకుని విలపించాడు.ఎందుకంత పొగరుబోతుతనం... ధనం కానీ, అధికారం గానీ, ఇతరత్రా నైపుణ్యాలు, పాండిత్యం కానీ నీకు భగవంతుడేదో ఇచ్చి ఉండవచ్చు.. అది కాస్త ఎక్కువే ఇచ్చి ఉండవచ్చు. అవి ఇచ్చినందుకు భగవంతుడిపట్ల వినయ విధేయతలతో కృతజ్ఞుడిగా ఉండడానికి బదులు, నీ బలం చూసుకొని అహంకారంతో వదరి మాట్లాడడం అత్యంత ప్రమాదకరం.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

## మంత్రి కాకాని ఇంటిని ముట్టడించిన
# విద్యార్థి సంఘాలు

**నెల్లూరు** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవిలోకి రాకముందు చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇస్తానని మాట తప్పారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంత్రుల ఇళ్ల ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ యువ నాయకులు, కాంగ్రెస్ అనుబంధం ఎన్ఎస్యూఐ విద్యార్థి సంఘాలు నెల్లూరు లోని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. డీఎస్సీలో కేవలం 6000 ఉద్యోగాలు వచ్చేటట్టు నోటిఫికేషన్ రిలీజ్ చేశారని కానీ మిగిలిన వేలమంది యువత పరిస్థితి ఏంటని, వాలంటీర్లకు 5000 రూపాయలు డబ్బులు ఇస్తూ రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చానని కల్లబొల్లి మాటలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. పోలీసులు వీరి ముట్టడి ప్రయత్నాన్ని భగ్నం చేసి అరెస్టు చేశారు...

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- నేత్ర వైద్య నిపుణుడు అంజయ్య




**బెల్లంపల్లి** లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో శాంభవి విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణ లోమంగళవారం నిర్వహించిన ఉచిత నేత్రవైద్యశిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలోశాంభవి విజన్ ఆసుపత్రి వైద్య నిపుణులు కొంకటి అంజయ్య పలువురికి వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మంది శుక్లాలను గుర్తించి వారిలో హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న 4 గురిని శరత్ మాక్సి విజన్ ఐ హాస్పిటల్ హనుమకొండ మరియు 7 గురుని ల్లయన్స్ బెల్లంపల్లి ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేశారు. 4గురిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎలాంటి రవాణా కర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షా నిపుణులు అంజయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి క్లబ్ సెక్రటరీ లయన్ చక్రపాణి లయన్ పెద్ది రాజేందర్ లయన్ నల్మా సంతోష్ శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు శాంభవి విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి !

- జీవోలు విడుదల చేయాలి.!




**తాడేపల్లిగూడెం** మునిసిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని సమ్మె విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం మునిసిపల్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎ.పి.మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మునిసిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డి. సోమసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులకు పీఆర్సీ తాత్కాలిక భృతిని వెంటనే ప్రకటించాలని, మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా దాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరుపుతున్న చర్చల్లో మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. పీఆర్సీ తాత్కాలిక భృతిని అందరికీ వర్తింప చేయాలని కోరారు. ఫిబ్రవరి 16 వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మునిసిపల్ కార్మికులు తిరిగి రోడ్డు ఎక్కాల్సి రావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు . జీవోలు విడుదల చేయనిపక్షంలో మరోసారి సమ్మెకు సిద్ధంగా ఉండాలని కార్మికులను కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని పర్మనెంట్ చేయాలని కోరారు. కార్యక్రమానికి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొడమంచిలి చంద్రరావు, ఎం.కాటమరాజు, యు.నాగరాజు, అల్లం నరేంద్ర, ముత్యాల జగదీష్, రౌతు రాజేష్, శివశంకర్, బొబ్బిలి రామాంజనేయులు, కళింగ శ్రీను, ధనాల రవి, తాడికొండ ప్రవీణ్, రమణ, లక్కవరపు శ్రీను, రామకృష్ణ, అల్లం వీర వెంకటలక్ష్మి, విజయ, సావిత్రి, శారమ్మ, కోటమ్మ, తదితరులు నాయకత్వం వహించారు.

## ఐఐటి- జేఈఈ (మెయిన్)-2024 మొదటి విడత పరీక్ష ఫలితాలలో "అల్ఫోర్స్" కు పర్సంటైల్ పంట



**కరీంనగర్** ఐఐటి- జేఈఈ (మెయిన్)-2024 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేయబడ్డాయి. ఈ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారు. బి.అదిత్యారావు 99.85 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా, జి.శ్రీహాస్ 99.74, సుబోద్ చౌధరి 99.59, యమ్. శ్రీరామ్ 99.42, ప్రణీత్ 99.20, నిఖేశ్ చోప్రా 99.08. ఏ. శివవరుణ్ 99.05, సీహెచ్, అనూహ్య 98.99, పి.రఘువీరారెడ్డి98.96, యెస్ సత్య అమూల్య 98.95, విశాల్ రెడ్డి 98.94, షఫీక్ 98.94, శివశంకరవరప్రసాద్ 98.91, శ్రీనిధి 98.83, యమ్.ప్రహర్ష 98.83, పునీత్ మనోహర్ 98.83, రవిచంద్ర 98.42, కార్తిక్ 98.19 సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 అ పై పర్సంటైల్ సాధించడం విశేషం. రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగిందని. రాబోయే ఐఐటి అడ్వాన్స్, నీట్, ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అధ్భుత ర్యాంకులు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విశ్వసించారు. ఐఐటి- జేఈఈ (మెయిన్)-2024 ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం





**పుట్టపర్తి** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తికి వచ్చిన నారాభువనేశ్వరికి జిల్లా టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి , కందికుంట వెంకట ప్రసాద్ , సభితమ్మ,, జనసేన నాయకుడు పత్తి చంద్రశేఖర్ , సామకోటి ఆదినారాయణ ,తదితర టీడీపీ నాయకులు,జన సేన కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. తరువాత ఆమె ప్రత్యేక కాన్వాయ్ లో పుట్టపర్తి మండలం గాజులపల్లి కి బయలు దేరారు. నారా భువనేశ్వరీ కి ఘన స్వాగతం పలకడానికి టీడీపీ కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలివచ్చారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 3లక్షలు ఆర్థిక సాయం అందించారు.

## కేంద్రం సహాయంతోనే బస్తీ దవాఖానలు

**హైదరాబాద్** ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసారు. అడిక్ మెట్, రాంనగర్, కవాడిగూడ డివిజన్ లోని వివిధ బస్తీల్లో పవర్ బోర్ లతో పాటు పలు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కిషన్ రెడ్డి పాల్గన్నారు. మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సహాయకులుగా వచ్చిన అటెండర్స్, ఆశావర్కర్లు, అంగన్ వర్కర్ల కోసం షెడ్స్ నిర్మాణం పూర్తి అయ్యాయి. సుమారు 33 ఆసుపత్రుల్లో కేంద్ర నిధులతో షెడ్స్ నిర్మాణం పూర్తి అయ్యాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, బస్తీల్లో మంచినీటి సమస్యలు ఎదుర్కొనేలా సదుపాయాలు కల్పించడంతో పాటు పవర్ బోర్స్ ఏర్పాటు చేసాం. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని బస్తీల్లో అంగన్ వాడీ సెంటర్స్ ఏర్పాటు చేసాం. బస్తీదవాఖానాలు కేంద్ర ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలతోనే నడుస్తున్నాయని అన్నారు. బస్తీ దవాఖానాలను మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయనీ తీసుకుంది. ఆసుపత్రుల్లో మెడిసిన్స్, సిబ్బందికి వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. హైదరాబాద్ ప్రజలకు మరింత మేలు చేసేలా మౌలిక వసతులు పెంచేలా భారత ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు.

## బద్వేల్‌లో నకిలీ ధ్రువపత్రాలతో హల్ చల్

- స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్
- కొన్ని రిజిస్టర్లు రద్దు చేసిన జిల్లా కలెక్టర్

**బద్వేలు** ప్రభుత్వ భూములకు నకిలీ పత్రాలు తయారు చేయడం వాటిని ఇతరులకు విక్రయించడం బద్వేల్ ప్రాంతంలో పరిపాటిగా మారింది బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత ఈ ప్రాంత భూములకు ఇళ్ల స్థలాలకు ఎక్కడలేని డిమాండ్ ఏర్పడింది డిమాండ్ ఆసరా చేసుకుని ప్రభుత్వ భూములు ఆక్రమించడం అధికారులను లొంగ తీసుకోవడం అధికార పార్టీ నాయకుల అండదండలతో బద్వేలు పట్టణంలో కొన్ని ముఠాలు హల్ చల్ చేస్తున్నాయి గత సంవత్సరం బద్వేల్ పట్టణం పూర్వపు గుంతపల్లి పంచాయతీ 96/1 సర్వే నెంబర్లు
1.20 ఎకరాల గ్రామ కంఠం భూమి ఉంది ఈ భూమికి సమీపంలోనే జాతీయ రహదారి ఉండడంతో ఈ చుట్టుపక్కల భూములకు ఎక్కడలేని గిరాకీ వచ్చింది భూముల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి దాదాపు రెండు కోట్ల రూపాయలు విలువచేసే భూములపై అధికార పార్టీ నేతల కన్ను పడింది ఈ భూమిని సొంతం చేసుకునేందుకు నేతలు చేసిన కుట్రలు బయటపడ్డాయి ఆ సమయంలో బద్వేలు తాసిల్దార్ గా మల్లికార్జున్ రెడ్డికి ఈ విషయం తెలియడంతో ఈ స్థలాన్ని గ్రామ కంఠం నుంచి చేజారకుండ కట్టుదిట్టం చేశారు కానీ మల్లికార్జున్ రెడ్డి ప్రమోషన్ పై 2023 జనవరి 23వ తేదీ ఇక్కడ నుంచి వెళ్లారు ఇదే అవకాశంగా చేసుకొని మార్చి 28వ తేదీ మల్లికార్జున్ రెడ్డి సంతకం ఫోర్జరీ చేసి అనుభవ పత్రాన్ని తయారు చేశారు 9 మంది పేరిట గ్రామ కంఠం భూమిని రిజిస్టర్ చేసుకునేందుకు కొందరు వైకాపా నాయకులు అన్ని సిద్ధం చేసుకున్నారు దీనిపై అనుమానం వచ్చిన బద్వేలు సబ్ రిజిస్టర్ అప్పుడు తాసిల్దారుగా ఉన్న మధుసూదన్ రెడ్డికి లిఖితపూర్వకంగా చెప్పడం జరిగింది భూములకు సంబంధించిన రికార్డులు పరిశీలించిన తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి రిజిస్టర్ కార్యాలయం నుంచి వచ్చిన పత్రాలు సదరు వ్యక్తులకు ఎలాంటి సంబంధం లేదని ఎటువంటి అనుభవ పత్రాలు కూడా తమ కార్యాలయం నుండి ఇవ్వలేదని చెప్పడం జరిగింది దీంతో రిజిస్ట్రేషన్ చివరి దశలో నిలిచిపోయింది ఇప్పటికీ స్థానిక నేతలు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం బద్వేలు ఆర్డీవో గా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత నకిలీ ముఠాల దందాలు వెలుగులోకి తీసుకురావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది

అయితే ఈ విషయంలో ప్రధాన పాత్ర వహించిన వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నీరు కారిపోయింది ఇటీవల ఫోర్జరీ పత్రాలు అడ్డుపెట్టుకొని రిజిస్టర్ అయిన భూములను స్వయంగా కలెక్టర్ రంగంలోకి దిగి వాటిని రద్దు చేసిన విషయం తెలిసిందే ఇటీవల బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండలంలో పనిచేస్తున్న ఒక గ్రామ రెవెన్యూ అధికారి నాయకుల పేర్లు చెప్పి భూముల పాస్ పుస్తకాలు తాకట్టు పెట్టడం ప్రభుత్వ భూములను ఇతరుల పేరిట ఆన్లైన్ చేయడం లాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నడంతో అతనిని ఇతర మండలానికి బదిలీ చేశారు

అయినప్పటికీ అక్రమాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి అతని బాధితులు కొందరు ఏకంగా వీడియోలు చిత్రీకరించి ప్రజల్లోకి వదలడంతో ఈ వీడియో కూడా సంచలనంగా మారింది మరి ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు కేసులు నమోదు చేసినప్పటికీ తమకేమీ కాదు అనే ధైర్యం వారికి ఉంది ఇటీవల బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 798-1 లో 44 సెంట్ల భూమిని ఆక్రమించి దాని పక్కనే ఉన్న వంకను పూడ్చి అదనంగా నాగుల చెరువు భూమిని కలుపుకొని పట్టపగలే వెంచర్ వేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు ఈ విషయంలో నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంది పట్టపగలే ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విశేషం

## ఉత్తరాంధ్ర తిరుమలో
# పుష్కరిణికి శంకుస్థాపన

**పెందుర్తి** పెందుర్తి చిన్న ముసిడివాడ ఉత్తరాంధ్ర తిరుమల గా పేరొందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్కరిణి కి శంకుస్థాపన జరిగింది. దేవాదాయ శాఖ మంత్రి పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి .అదీప్ రాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున ఎండోమెంట్స్ నుంచి దాదాపుగా 1400 నుండి 1500 కోట్లు ఈ దేవదాయాల అభివృద్ధి కార్యక్రమాలకి తలపెట్టడం జరిగిందని, ఇంకా అవసరం అయితే ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకువచ్చి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 3600 దేవాలయాలు ప్రతి ఊరిలో ఒక దేవాలయం ఉండాలని గుడి లేని గ్రామాలు ఉండకూడదని వివరించారు.

ఇప్పటివరకు మన రాష్ట్రంలో 3600 దేవాలయాలను గుర్తించి ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయలు చొప్పున మూడు కోట్ల 60 లక్షల రూపాయలు వెచ్చించినట్లు దేవాదాయ శాఖ మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు కట్టించడం ఒక ఎత్తు అయితే ఆ దేవాలయాలకి దూపదప నైవేద్యాల కొరకు ఇప్పటికే 6,000 రూపాయలు దేవాలయాలకు ప్రతి అర్చకుడికి తన అకౌంట్లో డైరెక్ట్ గా నిధులు వచ్చే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే ఈ 3600 దేవాలయాలకు కూడా డైరెక్ట్ గా ప్రభుత్వం నుండే తన అకౌంట్లోకి ప్రతినెల 5000 రూపాయలు వచ్చే విధంగా

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం..

- రానున్న రథసప్తమినీ పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
- ప్రత్యేకమైన సుగంధ ద్రవ్య పరిమళాలతో ఆలయ శుద్ధి
- కొలహలంగా పాల్గొన్న టి.టి.డి అధికారులు





**తిరుపతి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఫిబ్రవరి 16వ తేదీన రథసప్తమినీ పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేంపల్లి శ్రీనివాసులు ఏ ఈ ఓ రమేష్, వీ.జీ.వో బాలిరెడ్డి ,విజిలెన్స్ వింగ్ ఏ.వీ.ఎస్.ఓ కళావతి ఏ.వీ.ఎస్.ఓ శైలేంద్ర బాబు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్, సూపరిండెండెంట్ శేషగిరి ,ఇన్స్పెక్టర్లు సుభాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు

**హైదరాబాద్** గోల్కొండ లోని ఎస్ ఎం పాలి క్లినిక్ పై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడులు జరిపారు. పేషంట్లను తప్పుదోవ పట్టించేల ప్రకటనలు ఇచ్చినట్లు గుర్తించారు. పాలి క్లీనిక్ నిర్వాహకుడు అనుమతులు లేకుండా ప్రకటనలు చేసాడు. డైయాబెటీస్, బ్లడ్ ప్రెజర్ ట్రీట్మెంట్ అంటూ ప్రకటనలు ఇచ్చాడు. తనిఖీల్లో లక్ష రూ. ఖరీదు చేసే సహేత్ కేర్ పౌడర్ తో పాటుక్లినిక్ ను కుడా సీజ్ చేసారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసారు.

## అప్పన్న సన్నిధీలో మంత్రి రోజా

**విశాఖపట్నం** టూరిజం మంత్రి ఆర్.కె రోజా, ఎంఎల్ సి వరుదు కళ్యాణి మంగళవారం నాడు . శ్రీవరహలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి అర్చక స్వాములు వేదమంత్రాలు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనం, బేడ మండప ప్రదక్షణ, తరువాత స్వామివారి దర్శనం చేయించారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం. శేష వస్త్రంతో సత్కరించి ఆలయ కార్య నిర్వహణ అధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు

## ఏవీ సుబ్బారెడ్డిని కలిసిన భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డలో ఏవి సుబ్బారెడ్డిని ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జి భూమా కిషోర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

తను రాబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నానని తనాకు మద్దతుగా ఉండాలని కిషోర్ రెడ్డి కోరారు. పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జ్ కిషోర్ కి సీట్ ఇస్తే ఖచ్చితంగా నా మద్దతు భూమా కిషోర్ రెడ్డికి ఉంటుందని ఏ వి సుబ్బారెడ్డి తెలిపారు. అధిష్టానం కూడా చాలాసార్లు నేను కూడా చెప్పడం జరిగింది భూమా కుటుంబం తరఫున కిషోర్ రెడ్డికి ఇస్తే బాగుంటుందని నేను కూడా అభిప్రాయపడుతున్నాను. పొత్తులో భాగంగా బిజెపి నుండి కిషోర్ కి సీట్ ఇస్తే ఖచ్చితంగా సపోర్ట్ చేస్తానని ఏవీ సుబ్బారెడ్డి అన్నారు.

## ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై
# మాజీ మంత్రి అనిల్ ఫైర్

**విజయవాడ** మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జంగా వ్యాఖ్యల పట్ల అనిల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీలో మీకు ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత ఎమ్మెల్సీగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన గుర్తింపు మర్చిపోవద్దంటూ హితవు పలికారు. పార్టీని విడిపోయే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు.

## గ్రామస్థుల చేతిలో కొండ చిలువ హత్యం

**నిర్మల్** గ్రామస్థుల చేతిలో 14 అడుగుల కొండచిలువ హతమైన ఘటన మంగళవారం ఉదయం నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో 14 అడుగుల కొండచిలువ పశువుల మేతకు వెళ్లిన రైతుకు నిపించింది. గ్రామస్థులకు సమాచారం అందించడంతో దానిని కర్రలతో హతమార్చారు. తరచు కొండ చిలువలు సంచరించడంతో గ్రామస్తులు బయన్డోళనకు గురవుతున్నారు.

## ఘనంగా కేస్లాపూర్ జాతర

**అదిలాబాద్** సమ్మక్క-సారలమ్మ జాతర తర్వాత.. ...ఆదివాసీల అతిపెద్ద పండగే.. ఈ నాగోబా జాతర. ఆదివాసీ, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ జాతర నిర్వహిస్తారు. వేలాదిగా తరలివచ్చిన గిరిజనులతో దట్టమైన అడవి జనసంద్రంగా మారింది. పెద్దఎత్తున వచ్చిన ఆదివాసీలతో కేస్లాపూర్ కిక్కిరిసిపోయింది. గత ఐదు రోజులుగా నాగోబా జాతర ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు ఆదివాసీలు. వారం రోజులపాటు జరిగే నాగోబా జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఆదివాసీలు, గిరిజనేతరులు భారీగా తరలివచ్చారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ల నుంచి గిరిజనులు పెద్దఎత్తున వచ్చారు. మెస్రం వంశీయులు ఆచార సంప్రదాయాలు పాటిస్తూ నాగోబాను స్మరిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

## సీఎం నివాసం ముట్టడికి
# ఎబివిపి నేతల ప్రయత్నం

**తాడేపల్లి** సీఎం నివాసం ముట్టడికి ఏబీవీపీ నేతలు మంగళవారం ప్రయత్నించారు. ఒక్కసారిగా తాడేపల్లి పెట్రోల్ బంక్ వద్ద నుండి సీఎం క్యాంప్ ఆఫీస్ వైపు దూసుకు వచ్చారు. అలార్ట్ అయిన పోలీసులు వారిని అడ్డుకొని అరెస్ట్ చేసారు. ఈ సందర్భం గా పెనుగులాట జరిగింది. పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. మినీ డి ఎస్ సీ వద్దు మెగా డి ఎస్ సి ముద్దు అంటూ నినాదాలు చేసారు. మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ ను దించేస్తం అంటూ నినాదాలు చేసారు. ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. నెల రోజుల్లో డి ఎస్ సి బొత్స నిర్వహించ గలరా అంటూ నిలదీసారు. 25 వేల పోస్ట్ ల తో మెగా డి ఎస్ సీ వెంటనే వెయ్యాలని డిమాండ్ చేసారు. పోలీసులు విద్యార్థి సంఘం నాయకుల్ని మంగళగిరి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# అలాంటి పాత్ర ఇవ్వకండి



దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తీ సురేష్. జాన్వీ, కీర్తీ మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది. దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సి వస్తుందని, అలాంటప్పుడు లు ఫ్లాప్ అవుతాయని అన్నారు. సందీప్ డైరక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన.చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళ్తుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తీ సురేష్. ఆమె హీరోయిన్‌గా అట్లీ ప్రొడక్షన్‌లో నటిస్తున్న బేబీ జాన్. ఈ టీజర్ గురించి కీర్తీ పెట్టిన స్టేటస్‌కి జాన్వీ స్పందించారు.అందులోనూ హీరో వరుణ్‌ధావన్ సెంట్రిక్‌గా ఇంట్రస్టింగ్ కాన్వర్జేషన్ నడిచింది.

క్స్ క్యూజ్‌మీ బేబీ జాన్, వాట్ హావ్ యు డన్ టు బేబీ వరుణ్ ధావన్ అంటూ జాన్వీ ప్రశ్నించారు. ఇందుకు... 'దేర్ ఈజ్ నో బేబీ వరుణ్‌ధావన్" అంటూ సరదాగా స్పందించారు కీర్తి. జాన్వీ, కీర్తీ మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది.

## నాకు ఫోన్ చేసి మోదీ తిట్టారు



ప్రముఖ బాలీవుడ్ నటుడు, బీజేపీ నాయకుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురైన విషయం తెల్సిందే. శనివారం ఉదయం ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఇక ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో ఆయనను సోమవారం డిశ్చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆయన కోలుకున్నారని తెలియడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మిథున్ చక్రవర్తికి కొంత రెస్ట్ అవసరమని వైద్యులు తెలిపారు. కానీ, మిథున్ చక్రవర్తి మాత్రం తనకు షూటింగ్ ఉందని, త్వరలోనే షూట్ లో పాల్గోవాలి అని చెప్పడం ఆయన పనిని ఎంత గౌరవిస్తారో తెలుస్తోంది. ఇక తాజాగా ఆయన ఆరోగ్యం గురించి మీడియా ముందు మాట్లాడారు. " నా ఆరోగ్యం ఇప్పుడు మెరుగ్గా ఉంది. నేను బాగానే ఉన్నాను. కాకపోతే కొన్ని ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి ఉంది. ఇకనుంచి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయదల్చుకోలేదు. ఇక రేపటి నుంచి నా పని మొదలుపెట్టాలి. నాకు షూటింగ్ ఉంది. అందులో పాల్గొనాలి. ఇకపోతే హాస్పిటల్ బెడ్ పై ఉన్నప్పుడు ప్రధాని మోదీ నాకు ఫోన్ చేసి తిట్టారు. ఆరోగ్యం విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటావా అంటూ తిట్టారు" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం మిథున్ చక్రవర్తి వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇకపోతే ఈ మధ్యనే ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రకటించింది కేంద్రం. బాలీవుడ్‌లో 80, 90వ దశకాల్లో మిథున్ చక్రవర్తి హవా కొనసాగింది. 'అయాం ఏ డిస్కో డ్యాన్సర్' అంటూ ప్రేక్షకులపై చెరగని ముద్రవేశారు. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి బాలీవుడ్, బెంగాలీ సినిమాల్లో హీరోగా చేశారు

# ఓవర్సీస్‌లో వంద కోట్లు బిజినెస్‌పై ప్రభాస్ కన్ను





రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం. రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం. దాదాపు 450 కోట్ల బిజినెస్ చేసి చూపించి అందరి చేతా వావ్ అనిపించారు జక్కన్న. తారక్, చెర్రీ హీరోలుగా నటించిన ట్రిపుల్ ఆర్ కు ప్రీ రిలీజ్ క్రేజ్ మామూలుగా లేదు. ఆ కరిష్మాని క్యాష్ చేసుకున్నారు మేకర్స్. ఇప్పుడు అంతకు మించిన క్రేజ్ మాకుంది అని అంటున్నారు కల్కి ప్రొడ్యూసర్స్. ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినాను కల్కి 2898 ఏడీ ప్రీ రిలీజ్ బిజినెస్‌లతో ప్రూవ్ చేస్తామంటున్నారు. ఒక్క ఓవర్సీస్‌లోనే దాదాపు 100 కోట్లకు పైగా బిజినెస్‌ని టార్గెట్ చేస్తోంది టీమ్.ఇటు మన దగ్గర కూడా మంచి నెంబర్లనే టార్గెట్ చేస్తున్నారు మేకర్స్. నైజామ్‌లో 75 కోట్ల దాకా బిజినెస్ జరుగుతుందన్నది టాక్. ఆల్రెడీ ఈ ఏరియాలో సలార్‌కు 70 కోట్లకు పైగా షేర్ రావడంతో కాన్ఫిడెంట్‌గా ఉన్నారు మేకర్స్. అసలే ఫ్యూచరిస్టిక్ ఎలిమెంట్స్ తో, నెవర్ బిఫోర్ అన్నట్టు తెరకెక్కుతున్న కావడంతో రెట్టింపు నమ్మ కంతో ఫిగర్‌ని కోట్ చేస్తున్నారు ప్రొడ్యూసర్లు. నైజామ్‌లోనే కాదు, మిగిలిన ఏరియాల్లోనూ రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది కల్కి మూవీ. మే 9న వైజయంతీ మూవీస్‌కి కలిసొచ్చిన డేట్‌లో విడుదల కానుంది కల్కి. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకోన్, కమల్‌హాసన్, దిశా పాట్ని అంటూ సూపర్‌డూపర్ కాస్టింగ్‌తో, మంచి టెక్నికల్ టీమ్‌తో సిద్ధమవుతోంది కల్కి. రేంజ్ అలా ఉంది కాబట్టి, ప్రీ రిలీజ్ బిజినెస్ మీద హైప్ భారీగా కనిపిస్తోంది.

# బాలీవుడ్ యాక్షన్ మూవీ త్వరలో ఓటీటీ స్ట్రీమింగ్‌కి!!




హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ ఆనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి..భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్డ్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది.అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు.ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహసాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్ కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఏఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్యదీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఏఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత మరియు నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నమని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# అందుకే మొదటి భార్యతో విడిపోయాను



సీనియర్ నటుడు సురేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోగా ఆయన నటించిన సినిమాలు అన్ని మంచి హిట్స్ అందుకున్నాయి. ఇక హీరోగానే కాకుండా విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎన్నో మంచి పాత్రల్లో కూడా నటించాడు. ప్రస్తుతం అన్ని భాషల్లో ఆయన మంచి పాత్రలను ఎంచుకొని కెరీర్ ను కొనసాగిస్తున్నాడు. ఇక వయస్సు పైబడడంతో కొద్దిగా చిక్కిపోయిన సురేష్.. అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సురేష్ తన కెరీర్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నాడు. సురేష్ కు 21 ఏళ్లకే పెళ్లి అయ్యింది. హరితా రెడ్డి అనే అమ్మాయిని సురేష్ వివాహం చేసుకున్నాడు. ఆమె వయస్సు అప్పటికి 18. ఆమె కూడా ఇండస్ట్రీలోనే ఉండేది. వీరికి ఒక బాబు. ఇక కొన్నేళ్ల తరువాత వీరు విడిపోయారు. ఆ తరువాత సురేష్.. దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడాడు. ఇకపోతే ఇప్పటివరకు ఆయన తన మొదటి భార్యకు ఎందుకు విడాకులు ఇచ్చాడు అనేది బయటపెట్టలేదు. ఈ ఇంటర్వ్యూలో ఆ విషయాలను పంచుకున్నాడు. " నా మొదటి భార్య పేరు హరితా రెడ్డి. ఆమెకు 18 ఏళ్ళు ఉన్నప్పుడే నాకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆమెకేమో పై చదువులు చదువుకొని అమెరికాలో సెటిల్ అవ్వాలని ఉండేది. నేనేమో సినిమాలు అంటూ తిరిగేవాడిని. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు. తన ఇష్టాన్ని నేను గౌరవించాను.

ఆమె చదువుకొని అమెరికాలో సెటిల్ అయ్యింది. విడాకులు తీసుకున్నాకా అక్కడే రెండో పెళ్లి చేసుకుంది. తన ఆస్తి, నా ఆస్తి అని చూడలేదు.. ఉన్న ఆస్తిలో ఇద్దరం చెరో సగం తీసుకున్నాం. ఇక నేను దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడను. భార్యాభర్తలుగా మాత్రమే మేము విడిపోయాము. స్నేహితులుగా ఎప్పుడు కలిసే ఉన్నాం. హరిత భర్త చాలా మంచివాడు. నా కొడుకును కూడా ఎంతో బాగా చూసుకుంటాడు. నేను అమెరికా వెళ్ళినప్పుడల్లా వాళ్ళ ఇంట్లోనే ఉంటాను. వారు ఇండియా వస్తే మా ఇంట్లో ఉంటారు. బంధం విడిపోయినా స్నేహం మాత్రం ఎప్పుడు మా మధ్య ఉంది" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# మరింత అందంగా మెరిసిపోతున్న శ్రీముఖి

బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.

ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్ లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.





# అస్తవ్యస్తంగా రేషన్ దుకాణాల నిర్వహణ

## సమయపాలన పాటించని రేషన్ డీలర్లు

- సరుకుల కోటానికి తగ్గించి ఇస్తున్న పట్టించుకోని అధికారులు
- సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలకు అందని సరుకులు
- రేషన్ డీలర్లకు సివిల్ సప్లై అధికారులకు అవినీతితో అంతర్గత ఒప్పందాలా.?
- డివిజన్ లోని రేషన్ దుకాణాలపై కార్పొరేటర్ల పట్టింపేది
- ఉప్పల్ నియోజకవర్గం లోని డివిజన్ లలో ప్రజల సమస్యలు పట్టించుకోని కార్పొరేటర్లు
- ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేకపాయే

**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లోని రేషన్ షాపుల నిర్వహణ అత్యంత దారుణంగా మారింది. రేషన్ డీలర్లు ప్రజలతో చెలగాటమాడుతున్నారు. సమయపాలన లేదు వాళ్లకు నచ్చిన సమయంలో రేషన్ దుకాణం తెరిచి ఉంటుంది అప్పుడే వెళ్లి ప్రజలు సరుకులు తీసుకోవాలి లేకపోతే వాళ్లకు సరుకులు లేనట్టే ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కార్పొరేటర్లు, సివిల్ సప్లై అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ లో నిర్వహిస్తున్న రేషన్ షాపు నిర్వాహన అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి ప్రజలకు సరుకులు అందించాలి కానీ ఇక్కడ అలా లేదు. ఉప నియోజకవర్గం అనే కాదు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఈ సమయం పాటించరు ఎందుకంటే సివిల్ సప్లై అధికారుల పూర్తి నిర్లక్ష్యం నెల నెల మామూళ్లతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవైసీ చేయడానికి ముప్పు తిప్పలు పెడతారు. ప్రభుత్వం ఇస్తున్న రేషన్ సరుకులతో పాటు వాళ్లకు లాభం ఉన్న ఇతర సామాగ్రిని కూడా ప్రజలకు బలవంతంగా అంట కడతారు ఉప్పు పాపడ పప్పు టీ పౌడర్ ఇలా వాళ్లకు నచ్చినవి 15 సరుకుల వరకు ప్రజలు తీసుకోవాలి లేకుంటే రేషన్ బియ్యం ఇవ్వరు అది అంతే. ఇంకో విషయం ఏమిటంటే ప్రతినెల షాపులను తనిఖీ చేయవలసిన రేషన్ ఇన్స్పెక్టర్లు అసలు పట్టించుకోరు వచ్చామా అందింది తీసుకున్నామా వెళ్ళినామా అన్నట్లుగా పరిస్థితి మారిందని ఇదే కాకుండా రేషన్ దుకాణాలలో ప్రభుత్వమిస్తున్న కోటానుసైతం తగ్గించి ఇవ్వడం సర్వసాధారణంగా మారింది. దానికి తోడు రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది డీలర్లు ఏకంగా రేషన్ దుకాణాలు నుండి టిఫిన్ సెంటర్లకు, రైస్ మిల్లకు పిడిఎస్ బియ్యాన్ని నెలనెలా అమ్ముకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రేషన్ డీలర్ గా ఉన్న వాళ్లు షాపులో ఉండకుండా బినామీలతో రేషన్ దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యపు పాలన అధికారుల అవినీతి బాగోతం పేద ప్రజలకు శాపంగా మారింది. కనీసం రేషన్ దుకాణాల నిర్వహణ కూడా పట్టించుకోని దుస్థితిలో ఉప్పల్ నియోజక వర్గంలో పాలన సాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలపై సత్తా ఉన్న ప్రతిపక్ష నాయకులు ఎవరు ఇక్కడ లేకపోవడంతో సమస్యల వలయంలో ప్రజలు తహతహలాడుతున్నారు.




ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే, సివిల్ సప్లై ఉన్నత అధికారులు స్పందించి ఉప్పల్ నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా మారిన రేషన్ దుకాణాల నిర్వహణపై దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన సమయపాలనను పాటించి రేషన్ సరుకులను సరైన సమయంలో ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

# ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

- రూ.10 లక్షల లంచం డిమాండ్ చేసిన శామీర్పేట తహసీల్దార్ - లక్షలలో లంచాలు తీసుకుంటున్న తహసిల్దార్లు, ఆర్ఐ లు



**శామీర్ పేట (ప్రశ్న న్యూస్)** మొన్న హెచ్ఎండిఏలో అవినీతి సొమ్ముతో కోట్లు సంపాదించిన శివ బాలకృష్ణ ను పట్టుకున్న ఏసీబీ నేడురెవెన్యూ శాఖలో మరో అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టాదార్ పాస్ బుక్ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేయగా బాధితుని ఫిర్యాదుతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు సదరు అధికారి పని పట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట తహసీల్దార్ సత్యనారాయణ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన రామశేషగిరిరావుకు షామీర్ పేట మండలంలోని లాల్ గడి మలక్పేట్ గ్రామంలో 29 ఎకరాల భూమి ఉంది. తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కోసం ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, పాస్ పుస్తకం జారీ చేసేందుకు ఎమ్మార్వో లంచం డిమాండ్ చేశారు. దీంతో రామశేషగిరి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు బాధితుడు ఎమ్మార్వో సత్యనారాయణకు డబ్బు సిద్ధం అయ్యాయని సమాచారం ఇచ్చాడు. మంగళవారం ఎమ్మార్వో డ్రైవర్ బద్రి రూ.10 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎమ్మార్వో తీసుకోమంటేనే తాను డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో తహసీల్దార్ ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తహసీల్దార్ ఇంటితో పాటు బంధువుల ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహిస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

# ప్రజల ప్రాణాలపై చిత్తశుద్ధి ఏది.?

- జీఎచ్ఎంసీ ఆధికారుల అవినీతితో వెలసిన పావురాల దాణ దుకాణం
- ప్రజల ప్రాణాలకు సంకటంగా మారున పావురాలు - మెట్రోరైల్ కు పావురాల ముప్పు

**అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్)** పావురాల వల్ల మానవులకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న ప్రస్తుత పరిస్థితులో వాటికి వేసే దాణా పై వ్యాపారాలు చేస్తు జనసంచారం ఉండే ప్రాంతాలలో నిబందనలకు అతీతంగా జనాలను ఆకర్శించేలా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎస్.అర్ నగర్ ప్రధాన రహదారి పై ఉన్న మక్బరా సమీపంలో పావురాల దాణపై వ్యాపారం చేస్తు ప్రజలకు అసౌకర్యంతో పాటు అనారోగ్య పరిస్థితులు నెలకొన్నను జీఎచ్ఎంసీ ఆధికారులు చర్యలు తీసుకోవడం లేదని, దీనికి వ్యాపారుల నుండి అందుతున్న ప్రలోభాలే కారణమని విమర్శలు వస్తున్నాయి.

ఉదరకోశ వ్యాదుకు చికిత్సలు చేసే చాతి ఆస్పత్రికి సమాపంలోనే ఉదరకోశ వ్యాదులను సృష్టించే పావురాల అడ్డా ఉండడం గమనార్హం. పావురాలకు మేత వేయడంపై నిషేదమున్నప్పటికి రోజుకు రెండు క్వింటళ్ళ దాణా అమ్ముతు పావురాల అడ్డాగా మార్చిన వ్యాపారుల దురాగతాలు జీఎచ్ఎంసీ అధికారులకు ఎందుకు కన్పించడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. పావురాలతో సంక్రమించే అనర్థాలు తెలియని ప్రటలు తమ చిన్న పిల్లలను పావురాల మధ్యలో తీసుకువెళ్ళి వాటికి దాణ వేయించడం ఎంతో ప్రమాధకరం. ఫిబ్రవరి 1న "పావురాలతో తీవ్ర ఉదరకోశ వ్యాధులు అనే శీర్షిక" కథనం ప్రచురితం అయినను జీఎచ్ఎంసీ అధికారుల్లో చలనం లేదు. ప్రధాన రహదారిపై పావురాల గుంపుల వల్ల జనాలకే కాక పై వెళ్తున్న మెట్రో విద్యుత్ వైర్లపై పావులరాలు వాలడంతో మెట్రో పైలెట్లకు తీవ్ర అసౌకర్యవంతంగా మారడమే కాక ప్రమాధకరంగా మారింది. ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ఏర్పాటైన దాణా దుఖాణాలను తొలగించి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# రేవంత్‌తో డిప్యూటీ మేయర్ భేటీ

- బీఆర్ఎస్ లో మరో వికెట్ డౌన్.?
- సికింద్రాబాద్ ఎంపీ సీటు కోసం డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా.? గ్రేటర్‌లో మాత్రం కారుదే జోరు. అయితే పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ గ్రేటర్‌లో బీఆర్ఎస్ కోటకు బీటలుబారుతున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీకి వరుసగా షాకుల మీద షాకులు తగులుతున్నాయి. కీలక నేతలు కారు దిగి హస్తానికి హ్యాండిచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ కీలక నేత, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఇక రెండ్రోజుల క్రితం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆహ్వానం అందిందని ఆయన చెప్పారు. ఆ పార్టీలో చేరే విషయమై శ్రేయోభిలాషులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. అయితే ఆయన సికింద్రాబాద్ లేదా మల్కాజిగిరి ఎంపీ టికెట్ అడగ్గా ముందు పార్టీలో చేరండి టికెట్ విషయం హైకమాండ్ చూసుకుంటుందని రేవంత్ ఆయనతో చెప్పినట్లు తెలిసింది. ఇది జరిగి 48 గంటలు గడవకముందే గులాబీ పార్టీకి చెందిన మరో కీలక నేత సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. శ్రీలత భర్త శోభన్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి మోతె శోభన్ రెడ్డికి తీవ్ర అన్యాయం జరిగింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న శోభన్ రెడ్డి త్వరలో కాంగ్రెస్ గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే ముఖ్యమంత్రితో భేటీ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీలత సికింద్రాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే సీఎంతో భేటీ అయినట్లు సమాచారం. అయితే త్వరలో డిప్యూటీ మేయర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గృహజ్యోతి అర్హుల లెక్క తేలుస్తున్న అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'గృహజ్యోతి పథకం' అమలుకు చర్యలు వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా కచ్చితమైన అర్హుల లెక్కతేల్చే పనిలో పడ్డారు. ఉదాహరణకు వికారాబాద్ జిల్లానే తీసుకుంటే.. దీని పరిధిలో పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలున్నాయి. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడుతున్న నివాసాలు 1.9 లక్షలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఆ మేరకు ప్రభుత్వానికి జాబితా పంపించారు. మొత్తం విద్యుత్తు సర్వీసు లెక్కలతో పాటు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. మరింత లోతుగా పరిశీలించి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో లైన్‌మెన్లు, ఏజెన్సీ బిల్లింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్లింగ్, ఐఆర్ మిషన్లతో ఇంటింటికీ వెళ్లి, విద్యుత్తు మీటర్ ఎవరి పేరిట ఉందో తెలుసుకొని వివరాలను ఐఆర్ మిషన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డు వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డు లేకపోతే ఆ కాలమ్‌ను వదిలేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్న వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈ నెల 15లోగా అందరి వివరాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనవరి తాలూకా ఇళ్ల విద్యుత్తు బిల్లుల వసూళ్లకు వెళ్తున్న సిబ్బంది పనిలో పనిగా వివరాలు సేకరిస్తున్నారు. గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితో పాటు ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందుపర్చి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు. వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుందనేది తేలుతుంది. అప్పటి వరకు వేచి చూడాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

## పాకిస్తాన్‌లో నవాజ్-బిలావల్ మధ్య అధికారం పంపకం!



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటం దాదాపు ఖాయమైంది. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ప్రధాన పార్టీలైన మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్(ఎన్), బిలావల్ బుట్టోకు చెందిన పీపీపీ పార్టీలు ప్రధాని పదవిని పంచుకోనున్నట్లు తెలుస్తోంది. మేరకు రెండు పార్టీల మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం ఈ విషయంపైనే ఇరు పార్టీల మధ్య ప్రధానంగా చర్చ జరిగింది. మొత్తం ఐదేళ్లలో ఒక పార్టీ మూడేళ్లు, మరో పార్టీ రెండేళ్లు ప్రధాని పదవి పంచుకునేందుకు అంగీకరించినట్లు సమాచారం.టీవల జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజారిటీ ఏ పార్టీకి రాలేదు. దీంతో అత్యధిక సీట్లు సాధించిన ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన తెహ్రీక్ ఈ పాకిస్థాన్ పార్టీని అధికారం నుంచి దూరం చేయడానికి మిగిలిన ప్రధాన పార్టీలన్నీ ఏకమై సంకీర్ణం ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588